క్లుప్తంగా

ప్రభుత్వ భూమి పరిశీలన



ప్రభుత్వ భూమిలో దొంకను పరిశీలిస్తున్న డీటీసీపీఓ ప్రసాద్

ముదిగొండ: ముదిగొండలోని 49, 50 సర్వే నంబర్ల మధ్య ఉన్న ప్రభుత్వ భూమి, దొంక రహదారి ఆక్రమణలకు గురైందని జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందడంతో జిల్లా టీపీఓ ప్రసాద్ బుధవారం పరిశీలించారు. వెంచర్‌లోని నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేవని తేలడంతో అనుమతులు ఎలా ఇచ్చారని పంచాయతీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు చేపడితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. హద్దులు నిర్ణయించి చర్యలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, ఎంపీడీఓ సూర్యనారాయణ, గిర్దావర్, వహిదా, సర్వేయర్ ఉమామహేశ్, పంచాయతీ కార్యదర్శి సంపత్ పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడికి గురికావొద్దు..



అవగాహన కల్పిస్తున్న మాధవరపు నాగేశ్వరరావు

మధిర: విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దని రిటైర్డ్ ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరరావు, సామాజిక సేవకులు, ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య తెలిపారు. మధిర టీవీఎం, హరిజనవాడ పాఠశాలల్లో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడిపై అవగాహన కల్పించారు. పిల్లలకు ఆరోగ్య సూత్రాలు బోధించారు. నీతి సూత్రలు, శాస్త్రవేత్తల గొప్పతనం తదితర విషయాలు గురించి వివరించారు. సంపూర్ణ ఆరోగ్యంపై కొండయ్య తన కళా నైపుణ్యంతో పాటలు, గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వై. ప్రభాకర్, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

బోనకల్: మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లను ఫౌండేషన్ సభ్యుడు భాగం రాజాకృష్ణ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాపారావు, నాగేశ్వరరావు, రాయప్ప, పారా వెంకటమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వితరణల వెల్లువ

అంగన్‌వాడీ కేంద్రానికి సామగ్రి..

వైరా: సన్నిహిత అభ్యుదయ సేవా సమితి ఉపాధ్యక్షుడు ఏనుగు శివ రాఘవ పుట్టిన రోజును పురస్కరించుకుని సంస్థ చైర్మన్, కల్లూరు మండల ఎంపీపీ ఏనుగు సుకేష్ సోమవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన కుర్చీలు, తాగునీటి క్యాన్లు, టేబుల్, రాపలు, ర్యాకులు, వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా సన్‌రైజ్ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, బీజేపీ జిల్లా నాయకులు ఏనుగు సుమన్‌బాబు, కిరణ్‌బాబు, యంటీదాస, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పల్లె దవాఖానాకు కుర్చీలు..

కొణిజర్ల: మండలంలోని తుమ్మలపల్లిలోని పల్లె దవాఖానాకు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ పరిశ వెంకయ్య 25 కుర్చీలను వితరణగా అందజేశారు. బుధవారం తుమ్మలపల్లిలో ఆయన దవాఖానా వైద్యుడు డాక్టర్ కె.రాజేష్‌కు కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాలకు తమ ట్రస్టు సేవలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె.రవికుమార్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజశేఖర్, స్థానికులు శ్రీనివాసరావు, కృష్ణవేణి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం..

కొణిజర్ల: మండలంలోని రామనరసయ్యనగర్‌లో ఇటీవల మృతి చెందిన మాలోత్ రైలా కుటుంబాన్ని బుధవారం బీజేపీ మండలాధ్యక్షుడు తుమ్మల మల్లి ఖార్జున్, జిల్లా కార్యదర్శి బండారు నరేష్‌లు పరామర్శించారు. వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట గుగులోత్ కుమార్, జోగు వీరభద్రం, గుగులోత్ అశోక్, సూర్యచంద్, అంగోత్ రాజా తదితరులున్నారు.

యల్లాటి అప్పయ్యకు నివాళి

కొణిజర్ల: మండలంలోని సిద్దిక్‌నగర్‌కి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు యల్లాటి వెంకటప్పయ్య మృతికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధు నివాళులు అర్పించారు. బుధవారం వెంకటప్పయ్య ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు చిరంజీవి, ఎలాల శ్రీనివాసరావు, తాళ్లూరి చిన్నపుల్లయ్య, బాబు ఉన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



ఏన్కూరు: ఇంటర్ పరీక్షలు రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు



వైరా: పరీక్షా కేంద్రంలో హాల్ టికెట్ చూసుకుంటున్న విద్యార్థిని



ముదిగొండ: విద్యార్థులను పరిశీలిస్తున్న ఇన్విజిలేటర్లు



కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



సత్తుపల్లి బాలికల కళాశాలలో..



పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో విద్యార్థులను తనిఖీ చేస్తున్న అధ్యాపకులు

వైరా నియోజకవర్గంలో..

వైరా/ఏన్కూరు/కారేపల్లి: ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం వైరాలో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. నాలుగు కేంద్రాల్లో 815 మంది విద్యార్థులకు గాను.. 785 మంది హాజరుకాగా 30 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌లో స్ర్కైబర్ సహాయంతో విద్యార్థి టి.వెన్నెల పరీక్ష రాసింది. అదే విధంగా ఏన్కూరు మండలంలోని స్థానిక గురుకుల విద్యాలయంలో 228 మంది విద్యార్థులకు గాను 222 మంది విద్యార్థులు హాజరు కాగా.. ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 214 మంది విద్యార్థులకు గాను 204 మంది హాజరయ్యారు. పదిమంది గైర్హాజరయ్యారు. చీఫ్ సూపరింటెండెంట్‌లుగా జి.సుందరయ్య, టి.శ్రీనివాస్‌రెడ్డి, డిపార్టుమెంటల్ అధికారులుగా కె.శ్రీనివాసరావు, హరిప్రసాద్ వ్యవహరించారు. కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాల పరీక్ష కేంద్రాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 557మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 502మంది హాజరు కాగా.. 55మంది గైర్హాజరు అయ్యారని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌లు దుర్గాప్రసాద్, రాంప్రసాద్‌లు తెలిపారు.

సత్తుపల్లి నియోజకవర్గంలో..

కల్లూరు/సత్తుపల్లిటౌన్/పెనుబల్లి: ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు కల్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 209 మందికి గాను.. 198 మంది హాజరవ్వగా 11మంది గైర్హాజరు అయ్యారు. గురుకుల కళాశాలలో 179 మందికి గాను.. 152 హాజరు అవ్వగా, 27 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిటెండెంట్లు ఎస్‌కే.అతహర్ అలీ, కె.శ్రీలతలు పేర్కొన్నారు. అదే విధంగా సత్తుపల్లిలో నిర్వహించిన ఇంటర్ పరీక్షలకు 1860 మంది విద్యార్థులకు గాను.. 1,664 మంది విద్యార్థులు హాజరయ్యారు. 199 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 134 మంది విద్యార్థులకు గాను ఇద్దరు గైర్హాజరయ్యారు. టేకులపల్లి మోడల్ స్కూల్లో 168 మందికి గాను 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.నాగరాజు తెలిపారు.

మధిర నియోజకవర్గంలో..

ఎర్రుపాలెం/ముదిగొండ/చింతకాని: ఎర్రుపాలెం మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పరీక్షల్లో 153 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా నలుగురు గైర్హాజరయ్యారు. మండలకేంద్రంలోని గురుకుల బాలికల కళాశాలలోని 145 మందికి గాను 11 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్లుగా ఎస్.రమణారెడ్డి, ఎం.పద్మావతి, డిపార్మెంటల్ ఆఫీసర్లుగా జి.విక్రమ్, కమల వ్యవహరించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా ఎస్సై పి.వెంకటేష్ బందోబస్తు నిర్వహించారు. అదే విధంగా ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 160మంది విద్యార్థులకు గాను 9మంది గైర్హాజరయ్యారని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్‌స్క్వాడ్‌బృందం, తహసీల్దార్ రామారావులు తనిఖీ చేశారు. చింతకాని మండలంలోని నాగులవంచ జూనియర్ కళాశాలలో 155 మంది విద్యార్థులకు గాను ముగ్గురు గైర్హాజరు అయినట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ పి.నవీన్‌బాబు తెలిపారు.



చింతకాని: నాగులవంచలో నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



కల్లూరు: పరీక్షహాల్‌లో విద్యార్థులు

టైలరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




సత్తుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్లు

సత్తుపల్లి: టైలరింగ్ కార్మికులకు సమగ్ర చట్టం చేసి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ కోరారు. బుధవారం సత్తుపల్లిలో టైలర్స్‌డే సందర్భంగా టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు ఎస్‌కే.రజాక్, డీఎస్ చారి, జ్యోతి, ప్రకాష్, రవి, వెంకటేష్, కుసుమ, నందిని, వెంకటలక్ష్మి, కమల, వెంకట్, ప్రసాద్, సత్యం, ప్రభావతి పాల్గొన్నారు.

కల్లూరు: టైలర్స్‌డే సందర్భంగా కల్లూరు పట్టణంలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్‌ను కనిపెట్టిన విలియమ్స్ హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కల్లూరు మండల టైలర్స్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడిగా రామవరపు వెంకటేశ్వరరావు (వెంకన్న), గౌరవ అధ్యక్షుడిగా బైర్ల కాంతారావు, ముఖ్య సలహాదారులుగా మల్లెల శ్రీనివాసరావు, గట్ల మహేష్, ఉపాధ్యక్షులుగా ఎండీ నాజ్ షరీఫ్, కోట సరోజ, కార్యదర్శిగా షేక్‌వలి, సంయుక్త కార్యదర్శిగా ఉస్మాన్, ఉబ్బన మోహనరావు, కోశాధికారిగా నాగిరెడ్డి, ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, స్వామి, షాహీద్, వెంకటనారాయణ, శ్రీను, రహీమ్, రాంబాబు, నాగేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



బోనకల్: శంకుస్థాపన చేస్తున్న వెంకటేశ్వర్లు

బోనకల్: మండలంలోని చిన్నబీరవల్లి గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో రూ.29 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు బుధవారం క్లస్టర్ ఇన్‌చార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చేందుకు భట్టి విక్రమార్క నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గత్తం బాలరాజు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని తెల్లపాలెం, పెగళ్లపాడు గ్రామాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన రూ. 8.5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లకు బుధవారం కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సగ్గుర్తి రాజేశ్వర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోట్ర, కాంగ్రెస్ నాయకులు నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, నాగిరెడ్డి, కృష్ణారావు, రాజేష్‌రెడ్డి, వెంకటనారాయణ, ఇస్మాయిల్, చెన్నయ్య, వెంకటరమణ, ముత్యాలరావు, అనిల్‌కుమార్, బాబూరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి



కల్లూరు: సాధిక్ అలీని సన్మానిస్తున్న దృశ్యం

మధిరరూరల్: మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాధు సమాధానం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత పాల్గొని మాట్లాడారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులను ఉపాధ్యాయులు సన్మానించారు. ఉపాధ్యాయులు నరసింహారావు, కోటేశ్వరరావు, ఆదాం, పి.శోభారాణి, ఎస్.రామిరెడ్డి, బాబూరావు, కృష్ణయ్య, చైతన్య, జ్యోతిర్మయి, రాణి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు: కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. పరీక్షలపై పదో తరగతి విద్యార్థులకు తొపుడుబండి ఫౌండేషన్ నిర్వాహకుడు ఎస్‌కే సాధిక్‌అలీ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు విందుభోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తిపాటి నివేదిత, స్టాఫ్ సెక్రటరీ మేడగాని శ్రీనివాసరావు, పీఈటీ పి.వీరభూషయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను కలిసిన రైతు సంఘం నాయకులు

కొణిజర్ల: తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన కె.శ్రీనివాసరెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బొంతు రాంబాబు, ఉపాధ్యక్షుడు తమ్మినేని వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

ఇంటి పన్నుల భారాన్ని తగ్గించాలి

వైరా: వైరా మున్సిపాలిటీ భారీగా పెంచిన ఇంటి పన్నుల భారాన్ని ప్రజలపై నుంచి తొలగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో పన్నులు పెంచడాన్ని నిరసిస్తూ బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పన్నులను తక్షణమే తగ్గించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు తోట నాగేశ్వరరావు అనుమోలు రామారావు, రాచబంటి బిక్షపతి, పైడిపల్లి సాంబశివరావు, పారుపల్లి శ్రీనాథ్‌బాబు, సుంకర సుధాకర్, కృష్ణవేణి, మురళి తదితరులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో మహిళకు గాయాలు

ముదిగొండ: మండల కేంద్రంలో కోతులు దాడి చేయగా ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. ముదిగొండకు చెందిన బేగం ఇంటి నుంచి కూలీ పనులకు వెళ్తుండగా కోతులు దాడి చేయడంతో తల, మెడపై గాయాలయ్యాయి. ఆమెకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించారు.

ముగిసిన కరాటే శిక్షణ

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బాలికల ఆత్మరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కరాటే శిక్షణ కార్యక్రమం నవంబర్ 2023 నుంచి ప్రారంభమై బుధవారంతో ముగిసింది. ఈ కరాటే శిక్షణ కార్యక్రమం ప్రతి సంవత్సరం బాలికలకు మూడు నెలల పాటు ఉంటుందని, వివిధ విన్యాసాలతో ముగిసిన ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు హెచ్ఎం ఎన్.నాగేశ్వరరావు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ శిక్షణ లయన్ బుడోఖాన్ కరాటే హెడ్‌కోచ్ ఆధ్వర్యంలో ఎస్.నైజాల శిక్షణ ఇచ్చారు. కరాటే ప్రధాన శిక్షకులు వి.విద్యయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు శిక్షణలో మంచి మెలకువలు నేర్పించారు. మంచి నడవడిక, క్రమ శిక్షణ గురించి తెలిపారు.

పోలియో చుక్కలు వేయించాలి



పెనుబల్లి: మాట్లాడుతున్న ఎంపీడీఓ అన్నపూర్ణ

కారేపల్లి/పెనుబల్లి: తల్లిదండ్రులు 0–5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని ఎంపీడీఓ అన్నపూర్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ కిరణ్‌కుమార్, వైద్యులు శ్రేష్ఠ తెలిపారు. పల్స్‌పోలియో కార్యక్రమంపై బుధవారం కారేపల్లి పీహెచ్‌సీలో అవగాహన, పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్చి 3న పల్స్ పోలియో చుక్కలను నిర్దేశించిన స్థలాలలో వేయడం జరుగుతుందన్నారు. 4,5వ తేదీల్లో ఇంటింటికీ తిరిగి పోలియోచుక్కలను వేయడం జరుగుతుందన్నారు. సురాజకాం పల్స్ పోలియో విజయవంతం చేయడమే లక్ష్యంగా వైద్య సిబ్బంది పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ మెహరున్నీసా బేగం, హెచ్‌ఈఓ శ్రీనివాస్, హెచ్ఎస్ ప్రకాశ్‌రావు, పొట్టెమ్మ, నిర్మల కుమారి, వల్లి రాధాకాంతా వైద్యులు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

హరితహారం జాడేది ?

సామాజిక తనిఖీ, ఓపెన్ ఫోరమ్



ఓపెన్ ఫోరమ్ నిర్వహిస్తున్న అధికారులు

కొణిజర్ల: గ్రామాల్లో హరితహారం పేరుతో నాటిన మొక్కలు ఒక్కటి కూడా బతికిన ఆనవాళ్లు లేవని సామాజిక తనిఖీ బృందం సభ్యులు తేల్చారు. బుధవారం 2022–23 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 27 పంచాయతీల్లో నిర్వహించిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ అనంతరం ఓపెన్ ఫోరమ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి సిబ్బంది మస్టర్లు సరిగా వేయడం లేదని, చేసిన పనికంటే అధికంగా కొలతలు వేసి ఎక్కువ వేతనాలు ఇచ్చినట్లు గుర్తించినట్లు తెలిపారు. దీనిపై విచారణ జరిపిన అధికారులు చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటించాలని ఆదేశించారు. వివిధ పంచాయతీలలో జరిగిన కొద్ది పాటి అవకతవకలకు గాను రూ.26 వేలు రికవరీకి రాశారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీనివాస్, అంబుడ్స్‌మెన్ రమేష్, క్వాలిటీ కంట్రోల్ అధికారి అలీషా, విజిలెన్స్ అధికారులు పవన్, శాస్త్రి, సామాజిక తనిఖీ ఎస్‌ఆర్‌పీ సురేందర్, ఎంపీడీఓ రోజారాణి, ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి, ఏపీఓ అమ్మాజాన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ ఐ.చంద్రశేఖర్‌రెడ్డి

సత్తుపల్లిరూరల్: ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ ఐ.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన, ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. తరచుగా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చక్రపాణి, ఉపాధ్యాయులు వెంకటేష్, కె.వెంకటేశ్వరరావు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

సభలను జయప్రదం చేయండి

మాస్‌లైన్ యూనిటీ..

వైరా: సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆవిర్భావ యూనిటీ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజాపంథా వైరా డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జునరావు పిలుపునిచ్చారు. బుధవారం వైరాలో నిర్వహించిన పార్టీ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మార్చి 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో మాస్‌లైన్ ఆవిర్భావ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలలో కమ్యూనిస్టు ఉద్యమ పార్టీల ఐక్యత గురించి చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు పోతం అప్పారావు, తడికమళ్ల సీతారాములు, గద్దల లక్ష్మణ్, సూరాపాక శ్రీను, మేడికొండలరావు, గోగుల వెంకన్న లక్ష్మీనారాయణ, వెంకన్న, రామకృష్ణ ఉపేందర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జనరల్ బాడీ సమావేశం..

చింతకాని: మార్చి 4న ఖమ్మంలోని ఎంబీ గార్డెన్స్‌లో నిర్వహించనున్న ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సీపీఐ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ మండల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జితేందర్‌రెడ్డి, గోవిందరావు, రవీంద్రబాబు, రామాంజనేయులు, మండల కార్యదర్శి మర్తినేని శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏసు, రవి, మహేష్, మండల సహాయ కార్యదర్శి గోపాలరావు, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలపై అవగాహన

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం లోక్‌సభ ఎన్నికలపై విద్యార్థులకు డిప్యూటీ తహసీల్దార్ శివనాయక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. అవినీతి రహిత నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణ, ఇంజనీరింగ్ డీన్ జాకీర్ హుస్సేన్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సిగ్నల్ లైట్ల మరమ్మతులకు చర్యలు



సిగ్నల్‌లైట్లను పరిశీలిస్తున్న ఏసీపీ రఘు

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలో రద్దీగా ఉండే ప్రాంతాలను ఏసీపీ రఘు, సీఐ టి.కిరణ్ బుధవారం పరిశీలించారు. పాత సెంటర్‌లోని కార్యదర్శిరోడ్ వద్ద సిగ్నల్‌లైట్లు పని చేయకపోవడంతో వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని మున్సిపల్ కమిషనర్‌కు లేఖ పంపించారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం ప్రతి బుధవారం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని ఫిజియోథెరపిస్ట్ వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాక్షిక అంగవైకల్యం కలిగిన పిల్లలకు అవసరమైన సహాయ పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌పీలు కేపీసీ కృష్ణారావు, భూక్యా దర్గ, భవిత కేంద్రం సంరక్షకురాలు అరికోట్ల లలితకుమారి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


అన్నారుగూడెంలో అన్నదానం

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం షిరిడీ సాయిబాబా మందిరం 16వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం మహా అన్నదానం, ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారెళ్ల లక్ష్మణ్‌రావు, రామకృష్ణ, గోపయ్య, సాంబయ్య, సత్యనారాయణ, మధుసూదన్, వెంకటేశ్వర్లు, శేషయ్య, రామారావు, నాగిరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.


ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిట్లను పలువురు ప్రముఖులు సందర్శించి విద్యార్థులను అభినందించారు. అనంతరం సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, ముగ్గులపోటీలు నిర్వహించి.. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు సైన్స్ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర: జ్యోతి వెలిగిస్తున్న ఎంఈఓ ప్రభాకర్



కొణిజర్ల: ప్రయోగాలను పరిశీలిస్తున్న జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రవికుమార్



సత్తుపల్లి: డాక్టర్ కేజీఆర్ గౌతమ్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న వైద్యులు



వైరారూరల్: రెబ్బవరం జెడ్పీహెచ్‌ఎస్‌లో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం